TELTEL/12233

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 23 శనివారం, నవంబర్ 16 2024, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## బీఆర్ఎస్ కార్యకర్తలపై
# కక్షసాధింపు



- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుసుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

**సంగారెడ్డి, నవంబర్ 15 :** కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని మిగతా 2లో...

## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

- ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నగరాల్లో రెండోస్థానం

వివరాలు 2లో






## ఆదివాసీ మహిళ ముర్మును
# రాష్ట్రపతిని చేశాం



- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

**పట్నా,నవంబర్15:** దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను మిగతా 2లో...

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో
# కార్తీక పౌర్ణమి శోభ

- భక్తుల రాకతో ఆలయాలు కిటకిట - వేకవ జామునుంచే నదీ స్నానాలు
- దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్న మహిళలు




**హైదరాబాద్/విజయవాడ,నవంబర్15:** కార్తీక పౌర్ణమి పర్వదినంతో ప్రముఖ ఆలయాలకు, నదీతీరాలకు భక్తులు పోటెత్తారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాన్నాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. సముద్ర, నదీతీరాల్లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. వేకవ జామునే నదీతీర ప్రాంతాల్లో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. అటు శైవాలయాలు, ఇటు వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా మిగతా 2లో...

## కాంగ్రెస్, బిఆర్ఎస్
# రెండూ ఒక్కటే

- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం.. కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని.. బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బిజెపి నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్15:**మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మిగతా 2లో...

## లగచర్ల ఘటనలో
# బీఆర్ఎస్ కుట్ర

### రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్, హరీశ్‌రావు : మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, నవంబర్ 15 :** లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట మిగతా 2లో...

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

**న్యూఢిల్లీ, నవంబర్ 15:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల మిగతా 2లో...

## కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకు
# రంగం సిద్ధం

### ఏడాది పాలనపై ఫోకస్ పెట్టేలా కార్యక్రమాలు

**హైదరాబాద్,నవంబర్15:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న క్రమంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఏడాలిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు తదితరాలను ఫోకస్ చేస్తూ కార్యక్రమాలను మిగతా 2లో...

## వరి సాగులో తెలంగాణ
# అగ్రస్థానం

### 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, నవంబర్ 15 :** వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మిగతా 2లో...

## నేరస్తులు అధికారంలో వస్తే ఏం జరుగుతుందో
# చూశాం

- 2019లో దురదుష్టవశాత్తూ అదే జరిగింది
- క్రిమినల్స్ రాజ్యాంగాన్ని పాటించరు : పవన్‌కళ్యాణ్



**అమరావతి, నవంబర్ 15 :** నేరస్తులు అధికారంలోకి వస్తే ఏలా పాలన ఉంటుందో గత పాలనలో చూశామని ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి మిగతా 2లో...

# దుద్దెడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంత్రి పొన్నం

## కార్తీక మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ శంకర్ భారత్ మహారాజ్ నగర్



మన ప్రజా ప్రతినిధి నాగల్ గిద్ద మండల్ నవంబర్/15/ నాగలిగిద్ద మండలం కారముంగి గ్రామంలో హెూమం కార్యక్రమంలో పాల్గొని మహారాజ్ గారి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం ధరల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బాపు మల్ శెట్టి గారు కల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ నాగలిగిద్ద మండల్ తాజా మాజీ జడ్పిటిసి రాజు నాయక్ నర్వ మాణిక్యం గోరఖ్నాథ్ పాటిల్ పండర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ ఆపరేటర్ పై దాడి, తలకు తీవ్ర గాయాలు



**మన ప్రజ ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 15-11-2024,**మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణం పల్లి సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న ఆపరేటర్ అంబటి శ్రీనివాస్ పై చిన్నశివనూర్ గ్రామానికి చెందిన బొల్లా సురేష్ తన డీసీఎం లో ఉన్న ఇనుప రాడ్లను సబ్ స్టేషన్ లో దించడానికి ప్రయత్నించగా ఆపరేటర్ వీధిలో ఉన్న అంబటి శ్రీనివాస్ ఇందులో దించవద్దని అడ్డుకున్నాడు దీంతో ఇరువురి మధ్య గొడవకు దారితీసింది, కోపంతో డీసీఎం డ్రైవర్ బొల్లా సురేష్ ఇనుపరాడుతో ఆపరేటర్ తలపై దాడి చేశాడు, దీంతో తలపై తీవ్ర గాయాలయ్యాయి , చికిత్స నిమిత్తం పట్టణ ఆసుపత్రికి తరలించారు, సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఘనంగా నిర్వహించిన71వ అఖిలభారత సహకార వారోత్సవాలు





**మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి,** తంగేళ్లపాలెం పిఎసిఎస్ ఘనంగా శతాబ్ది ఉత్సవాలు తంగళ్ళ పాలెం కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ నందు ఈరోజు ఉదయం 10 గంటలకు ఉత్సవాలు నిర్వహించిన సొసైటీ అధికారులు తంగళ్ళపాలెం సొసైటీ నందు సంఘ సభ్యులుఅయినా ప్రతిఒక్క రైతు లందరికీ తెలియపరచడం ఏమనగా ఈ రోజు అనగా 15/11/2024 వ తేదీన ఉదయం 10 గం// లకు మన ఆఫీస్ ఆవరణమందు సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు,సాంకేతిక మరియు సుపరిపాలన అనే నినాదంతో సహకార జిల్లా అధికారిని ఆదేశాలమేరకు జరుగు 71 వ అఖిల భారత సహకర వారోత్సవాలు జరుపుకుంటున్నాం ప్రతి ఒక్క రైతుకు అన్ని విధాల బ్యాంక్ నుండి సహాయ సహకారాల అందించగలరని అందులో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందరూ హాజరై ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు సొసైటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది
ముఖ్య అతిథులుగాఇంచార్జ్. పి రవిబాబు సీఈవో.చిరంజీవి రెడ్డి. విచ్చేశారు .

## డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 15-11-2024,**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రం లో గల బస్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రజలు దీపారాధనతో పఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, దీపారాధన చేసి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వెల్దుర్తి మండల కేంద్రం గల వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ డాక్టర్ శ్రీ సిహెచ్ శ్రీనివాస్ ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాద లను ప్రజలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## 23 న మాదిగల ఆత్మీయ సమ్మేళనం



**నేరేడుచర్ల,నవంబర్15 ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఈనెల 23న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన సన్నహక సమావేశం నేరేడుచర్ల పట్టణంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగారం అంజయ్య మాదిగ, కొండేటి మల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మాచర్ల సైదులు మాదిగ పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఇంజమూరి వెంకటయ్య మాదిగ, పల్లెపంగు నాగరాజ్, ఎడవల్లి చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, పగడాల శ్రీనివాస్, ఎడవల్లి కృష్ణయ్య,ఇంజమూరి పున్నయ్య, మంద కాంతయ్య, రడపంగ నరసయ్య, పోతుగంటి మధు,పర్వతం చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.











**.... సన్న వడ్లు పండించిన రైతులు అధైర్యపడవద్దని గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్**
**... రాష్ట్ర రైతా0గానికి అండగా సర్కార్**
**...ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**
**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...**

**దుద్దేడ :** గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.. సన్న వడ్లు పండించిన రైతులు అధైర్యపడవద్దని గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ అందిస్తామని తెలిపారు..కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు..రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని అన్నారు. జిల్లాలో కేవలం 20 మంది డిఫల్టర్ లు మాత్రమే ఉన్నారని తెలిపారు. వారు ప్రభుత్వ బకాయిలు చెల్లించి కొనుగోలు లో పాల్గొనాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు.తొందరపడి రైతులు దళారులకు ఇతర వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్మ వద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను పరిశీలించారు. ఎన్యుమారేట్లకు గ్రామస్థులు సహకరించి వారి కుటుంబ సభ్యుల వివరాలు తెలపాలని కులగణను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక తాసిల్దార్ దిలీప్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,డిసిసి జనరల్ సెక్రటరీ మార్క సతీష్ గౌడ్, సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వెంగళ సుధీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, %=వ్బతీఅఱఅస్త్ర% శ్రీనివాస్ రెడ్డి , కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, దుద్దెడ మాజీ సర్పంచ్ మహాదేవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అఖిల్,పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, నాయకులు మల్లికార్జున్, శ్రీకాంత్ గౌడ్, చిరంజీవి, కార్తీక్, నూరుద్దీన్, శంబయ, సురేష్, రాజు,వెంకటరమణ, భాస్కర్,రఘు తో పాటు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదకు సాయం





**నేరేడుచర్ల,నవంబర్ 15 ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాక్సిడెంట్లో కాలు విరిగిన మండలంలోని జానల దిన్నె గ్రామానికి చెందిన నిరుపేద కేశవరపు శ్రీనుకు శుక్రవారం దాత స్థానిక యూనివర్సల్ బేకరీ యజమాని సరికొప్పుల నాగేశ్వరరావు ఒక నెలకు సరిపడు బియ్యం,నిత్యవసర సరుకులు,పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కేశవరపు శ్రీనివాస్ ఆర్థిక పరిస్థితి బాగాలేక కుటుంబ పోషణ భారంగా ఉన్న పరిస్థితిని గమనించి సాయం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమములో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి,క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు,క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్లం పరిసరామేశ్వర దేవాలయంలో.. ఘనంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం...



**మనప్రజాప్రతినిధి//గుడిమల్లం** భారతదేశపు తొలి శివాలయంగా బాసిల్లుతున్న గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి నేపథ్యంలో లక్ష బిల్వర్చన కార్యక్రమం వైభవంగా సాగింది ఉభయ దాతలు, భక్తులు తీసుకువచ్చిన బిల్వపత్రాలను గంపల్లో నింపుకొని మంగళ వాయిద్యాలతో ఓం నమశ్శివాయ స్మరణతో ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొచ్చారు ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద శివ ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించి అక్కడే లక్ష బిల్వర్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిపారు అనంతరం బిల్వార్చనకు ఉపయోగించిన బిల్వపత్రాలను స్వయంభు పరశురామేశ్వర స్వామి వారి చుట్టూ అందంగా అలంకరించారు అనంతరం మహా హారతి కార్యక్రమాలు కూడా కొనసాగించారు ఈ కార్యక్రమం ఆలయ ఈవో రామచంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ గిరినాయుడుల పర్యవేక్షణలో జరిపారు ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి కార్యక్రమాలు విజయవంతంగా శాస్త్రక్తంగా పూర్తి చేయించారు..భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది.

## కుటుంబ సమగ్ర సర్వే తీరును ఆకస్మికంగా తనిఖీ చేసిన పొన్నం





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...** రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వే తీరును ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, శుక్రవారం దుద్దెడ గ్రామంలోని 9వ వార్డులో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఇన్యుమరేటర్లు సర్వేకు సంబంధించిన అంశాలపై రికార్డుల్లో ఏవిదంగా నమోదు చేస్తున్నారని తెలుసుకున్నారు. ప్రజలు ఇన్యుమరేటర్లకు సహకరిస్తున్నారలేదా, సర్వేపై ప్రజలకు వస్తున్న అనుమానాలను రిపోర్టులో పొందుపర్చిన అంశాలను క్లుప్తంగా వివరించి సమాచారన్ని పూర్తిగా నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ చంద్రకళ తదితరులు హాజరయ్యారు.

## శ్రీకాళహస్తి లాడ్జి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చిన

### -ఎస్ డి పి ఓ.. కె. నరసింహమూర్తి





మనప్రజా ప్రతినిధి// శ్రీకాళహస్తి మండలం. 15-11-2024 మధ్యాహ్నం శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు, తిరుపతి జిల్లా ఎస్పీ వారి ఉత్తర్వుల మేరకు, శ్రీకాళహస్తి ఎస్ డి పి ఓ అధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో, శ్రీకాళహస్తి పట్టణం లో





ఉన్న లాడ్జిలు మరియు హెూటల్స్ యొక్క మేనేజర్లు, రూమ్ బాయిలు, మరియు మధ్యవర్తులు అందరిని , శ్రీకాళహస్తి టెంపుల్ కి వస్తున్నటువంటి యాత్రికుల నుండి అక్రమంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలపై వారందరినీ స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ చేసి, ఈరోజు నుండి ఎవరు రాత్రులలో గాని, పగలు గాని యాత్రికులని ఇబ్బంది పెట్టకూడదని మరియు వారి యొక్క లాడ్జిలు ముందర గదులు మరియు వాటికి సంబంధించిన రేటు వివరములు నోటీస్ బోర్డు రూపంలో పెట్టాలని అక్కడ ఉన్న రేట్లు ప్రకారమే యాత్రికులకు రూములు కేటాయించాలని అలా తప్పిన యెడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పి ముందస్తు చర్యగా వారందరినీ కూడా మంచి ప్రవర్తన నిమిత్తం బౌండోవర్ చేయడం జరిగినది. అధిక మొత్తంలో యాత్రికుల నుండి వసూలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తులకు ప్రజలకు అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పోలీస్ బృందం పాల్గొన్నారు.

# కుల గన సామాజిక సర్వేలో పాల్గొన్న మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 15-11-2024,**
మెదక్ జిల్లా చేగుంట పట్టణం లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ కుల సర్వేను పట్టణ కేంద్రంలో పకడ్బందీగా చేపట్టాలని ఆయన అధికారులను సూచించారు, పట్టణ కేంద్రంలో సర్వేలో భాగంగా ఎన్యు మారేటర్లు చేపట్టిన సర్వేను పత్రాలను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామంలోని ప్రతి ఇంటికి సర్వే నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డు, ధరణి, పాస్ పుస్తకాలు, అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, ప్రజలు సర్వ సిబ్బందికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు

## కంప్యూటర్లపై టాస్క్ లు తేలిగ్గా పరిష్కారం.. ఏఐ చాట్ బోట్ స్థానే ఏఐ ఏజెంట్స్..

**హైదరాబాద్ :** టెక్నాలజీ రంగంలో పలు మార్పులు తెచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) క్షణాల్లో జవాబులిస్తూ యూజర్లను ఆశ్చ ర్య చకితుల్ని చేస్తున్నది. ఓపెన్ ఏఐ అనే స్టార్టప్ సంస్థతో పాటు పలు సంస్థలు తెచ్చిన చాట్‌బోట్‌లు సంచలనం సృష్టించాయి. మరింత మెరుగ్గా ఈ సేవలు అందించేందుకు ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు అందుబాటులోకి వస్తున్నాయి. చాట్‌జీపీటీ సృష్టికర్త ఓపెన్ ఏఐ ఈ 'ఏఐ ఏజెంట్ల'ను పరిచయం చేసేందుకు రెడీ అవుతున్నదని వార్తలొస్తున్నాయి. ఈ 'ఏఐ ఏజెంట్ల' రాకతో మన పనులు మరింత సులభమయ్యే అవకాశాలు ఉన్నాయి.కంప్యూటర్ సిస్టమ్ లోని టాస్క్‌లు వేగంగా పూర్తి చేయడానికి త్వరితగతిన ఏఐ ఏజెంట్లు అందుబాటులోకి తేవడానికి ఓపెన్ ఏఐ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం పలు రీసెర్చ్ ప్రాజెక్టులపై పని చేస్తున్నట్లు సమాచారం. డెవలపర్లకు రీసెర్చ్ ప్రీవ్యూగా ఏఐ ఏజెంట్లను ఓపెన్ ఏఐ వచ్చే జనవరికల్లా అందుబాటులోకి తేనున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తర్వాత ఎక్కువగా ఏఐ ఏజెంట్స్ పేరు వినిపిస్తోంది. ఏఐ చాట్ బోట్ వంటివే ఏఐ ఏజెంట్స్ అనే భావన చాలా మందిలో ఉంది కానీ.. ఏఐ చాట్ బోట్స్.. ఏఐ ఏజెంట్స్ విభిన్నం. ఏఐ చాట్ బోట్ కేవలం యూజర్ల ప్రశ్నలకే స్పందిస్తుంది తప్ప.. తన పరిధి దాటి ముందుకెళ్లలేదు.
కానీ ఏఐ ఏజెంట్ ప్రశ్నల ఉద్దేశం.. సందర్భాన్ని అర్థం చేసుకుని స్వేచ్ఛగా ఆలోచించి, నిర్ణయాలు తీసుకునే యంత్రాంగం సాయంతో మెరుగ్గా ప్రతిస్పందిస్తుంది. కంప్యూటర్లలో పనులు పూర్తి చేయగల ఏఐ ఏజెంట్లను ఓపెన్ ఏఐ అభివృద్ధి చేసిందని సమాచారం. ఏఐ ఏజెంట్లు కోట్ రాసి, టికెట్ బుకింగ్ వంటి క్లిష్టమైన పనులు తేలిగ్గా పూర్తి చేస్తాయని చెబుతున్నారు. వచ్చే ఏడాది ఏఐ ఏజెంట్లను అందుబాటులోకి తెస్తామని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఇటీవల చెప్పారు.

## 9 మందిని చంపిన పులి.. వృద్ధాప్యంతో జూలో మృతి

**లక్నో:** జనాన్ని భయంతో వణికించిన పులి 9 మందిని చంపింది. దానిని బంధించి జూకు తరలించారు. సుమారు 14 ఏళ్ల పాటు జూలో గడిపిన ఆ పులి 19 ఏళ్ల వయసులో వృద్ధాప్య సమస్యలతో మరణించింది. దీంతో జూ సిబ్బంది శోకంలో మునిగిపోయారు. దానితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గురువారం జూ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు ఆ పులికి పూలతో నివాళి అర్పించి వీడ్కోలు పలికారు. 2010 అక్టోబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ జిల్లాలో ఒక పులి జనాన్ని బెంబేలెత్తించింది. గ్రామస్తులపై దాడి చేసి 9 మందిని చంపింది. ఆ ఏడాది అక్టోబర్ 14న అటవీశాఖ సిబ్బంది ఆ పులిని పట్టుకున్నారు. ఐదేళ్ల వయస్సున్న దానిని కాన్పూర్ జూకు తరలించారు. ఆ మగ పులికి 'ప్రశాంత్' అని పేరు పెట్టారు.కాగా, గుజరాత్‌లోని శక్కర్‌బాగ్ జూ నుంచి తీసుకొచ్చిన ఆడ పులి త్రుషాతో ప్రశాంత్ జతకట్టింది. ఈ రెండు పులులు ఏడు పిల్లలకు జన్మనిచ్చాయి. కొన్ని పులి కూనలు కాన్పూర్ జూలో ఉండగా మరి కొన్ని దేశంలోని ఇతర జూలకు చేరాయి.మరోవైపు ఒక పులి పిల్ల బాద్షా స్టార్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఛత్తీస్‌గఢ్‌లోని నయా రాయ్‌పూర్ అడవులకు దీనిని తరలించారు. 2016లో ఆసియాలోనే అతిపెద్ద జంగిల్ సఫారీ ప్రారంభోత్సవం సందర్భంగా పులి కూన బాద్షాతో ప్రధాని మోదీ ఫొటో దిగారు. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మిగతా ఎ్రలి పిల్లలు అక్బర్, అమర్, అంబిక, ఆంథోనీలు కూడా తండ్రి ప్రశాంత్ వారసత్వాన్ని చాటాయి.

## ఫెస్టివ్ సీజన్‌లో డిస్కౌంట్ల ఎఫెక్ట్.. ఎస్ యూవీ.. కొత్త కార్లపై కస్టమర్ల మోజు.. 12 శాతం పెరిగిన సేల్స్..

**హైదరాబాద్ :** భారతీయులు పండుగల సమయంలోనే తమకు ఇష్టమైనవీ, కుటుంబానికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందునా స్పేసియస్‌గా, కంఫర్టబుల్‌గా ఉండే కార్లపై మోజు పెంచుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పండుగల సీజన్‌లో కార్లు, ద్విచక్ర వాహనాల విక్రయాలు 12 శాతం పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ రావడంతో ద్విచక్ర వాహనాలు పుంజుకున్నాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య (ఫాడా) తెలిపింది.పండుగల సీజన్ సందర్భంగా గత నెల మూడో తేదీ నుంచి ఈ నెల 13 వరకూ 43 లక్షల యూనిట్ల కార్లు, ద్విచక్ర వాాహనాలు అమ్ముడయ్యాయి. 2023 ఫెస్టివ్ సీజన్‌లో 38 లక్షల వాహనాలను విక్రయి ంచారు డీలర్లు. దక్షిణ భారతా వనిలో ప్రత్యే కించి ఒడిశాలో కురిసిన అకాల భారీ వర్షాల వల్ల 45 లక్షల వాహనాలు విక్రం ఖం చాలన్న లక్ష్యాన్ని చేరుకోలేక పోయా మని ఫాడా తెలిపింది. డీలర్లు అసాధారణ రీతిలో డిస్కౌంట్లు ఆఫర్ చేయడంతో ద్విచక్ర వాహ నాల విక్రయాల్లో సుమారు 14 శాతం,
కార్ల విక్రయాల్లో ఏడు శాతం గ్రోత్ రికార్డయింది.గత నెలలో ఫెస్టివ్ సీజన్ కావడంతో కార్ల విక్రయాలు 32.4 శాతం పెరిగాయి. అందునా ఎస్ యూవీ కార్లు, కొత్త ఆవిష్కరించిన మోడల్ కార్లకు ఫుల్ గిరాకీ ఏర్పడింది. కానీ, పాత మోడల్ కార్ల నిల్వలు మాత్రం భారీగానే కొనసాగుతున్నాయని ఇంతకు ముందే ఫాడా తెలిపింది. ఇన్వెం టరీ లెవల్స్ పెరుగుదల కార్ల విక్రయాలు తగ్గుతున్నాయని సంకేతమిస్తున్నాయి. దీంతో షోరూమ్ ఓనర్లు భారీగా డిస్కౌంట్లు ఆఫర్ చేయడంతో సేల్స్ పెరిగాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు.

## పోలీస్‌కు వీడియో కాల్ చేసిన నకిలీ పోలీస్.. తర్వాత ఏం జరిగిందంటే?

**హైదరాబాద్ :** ఆయన పోలీస్ అధికారి అని తెలుసుకుని అతడు షాక్ అయ్యాడు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కేరళకు చెందిన సైబర్ సెక్యూరిటీ పోలీస్ అధికారికి నకిలీ పోలీస్ నుంచి వీడియో కాల్ వచ్చింది. హైదరాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్ నుంచి మాట్లాడుతున్నట్లు అతడు చెప్పాడు. 'హలో, మీరు ఎక్కడ ఉన్నారు?' అని ప్రశ్నించాడు.కాగా, నకిలీ పోలీస్ వీడియో కాల్‌ను కేరళ సైబర్ సెక్యూరిటీ పోలీస్ అధికారి పసిగట్టారు. దీంతో నవ్వుతూ అతడితో మాట్లాడారు. తన లొకేషన్ వెల్లడించడానికి తన కెమెరా సరిగ్గా పనిచేయడం లేదని బదులిచ్చారు. ఆ తర్వాత మొబైల్‌లోని కెమెరాను ఆన్ చేశారు.మరోవైపు రియల్ పోలీస్‌కు వీడియో కాల్ చేసినట్లు తెలుసుకున్న నకిలీ పోలీస్ వ్యక్తి షాక్ అయ్యాడు.

# నూతన పరిశ్రమ 'నిడెక్ ఇండియా' ఉత్పత్తుల ప్రారంభం

## – శ్రీసిటీలో మరింత బలోపేతమైన ఏసీల తయారీ పర్యావరణ వ్యవస్థ

**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.**
**శ్రీసిటీ, నవంబర్ 15, 2024:** ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్ కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురువారం శ్రీసిటీలో తన నూతన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్ (ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ చైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, తిరుపతి








జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.శ్రీసిటీ డొమెస్టిక్ టారిఫ్ జోన్ లో ఏర్పాటైన ఈ ప్లాంట్ లో 2025 జనవరి నుంచి పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభం కానుంది. సుమారు రూ. 50 కోట్లు పెట్టుబడితో 6 మిలియన్ మోటార్‌ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ లో 200 మందికి ఉద్యోగాలు దక్కాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ ఉత్పత్తులను సరఫరా చేయనుందంటూ నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా తెలిపారు. తమ కొత్త ప్లాంట్ కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాలలో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు.ఏపీ ప్రభుత్వ సహకారం, దార్శనికతకు అద్భుతం..నిడెక్ చైర్మన్ హిరోషి కోబె మాట్లాడుతూ, గృహ ఉపకరణాలు మరియు ఆటోమొబైల్స్ కోసం మోటార్ల తయారీతో వ్యాపారం ప్రారంభించి, ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొని క్రమంగా వ్యాపారాన్ని విస్తరించామని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమ ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. 2014లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమను జపాన్ లో కలసి, రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది ఇన్నాళ్లకు ఫలించి ప్లాంట్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు. భారతదేశంలో నిడెక్ విస్తరణ భవిష్యత్ ప్రణాళికల గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. భారతదేశంలో నిడెక్ విస్తరణ ప్రణాళిక వెనుక రాష్ట్ర పెట్టుబడి అనుకూల విధానాలు మరియు మౌలిక సదుపాయాల వృద్ధి కీలకమైనవిగా పేర్కొంటూ, నిరంతర సహాయ సహకారాలు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.నిడెక్ బృందానికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, దేశంలోని అగ్ర వ్యాపార గమ్యస్థానాలలో ఒకటిగా ఎదిగిన శ్రీసిటీలో అనేక ప్రముఖ సంస్థలు, ఇతర అనుబంధ పరిశ్రమల స్థాపనతో మంచి వ్యాపార అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యేకించి ఎయిర్ కండీషనర్ల తయారీ కేంద్రంగా శ్రీసిటీ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఏపీ ప్రభుత్వ నూతన స్నేహపూర్వక పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు విశేష ప్రయోజనాలను చేకూరిస్తాయన్నారు.

**ఏసీల తయారీ రంగంలో శ్రీసిటీ మరింత బలోపేతం..**

నిడెక్ పరిశ్రమ రాక ఇక్కడ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రస్తుతం ఎయిర్ కండిషనింగ్ తయారీ కేంద్రంగా మారడంతో పాటు వివిధ తయారీ రంగాలకు చెందిన 220 ప్రముఖ సంస్థలకు నిలయంగా నిలిచిందన్నారు. అగ్రశ్రేణి ఏసీ సంస్థలు మరియు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో త్వరలో దేశంలోని ఏసీల ఉత్పత్తిలో సగానికి పైగా శ్రీసిటీలో తయారవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపార పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో శ్రీసిటీ పాత్రను ప్రస్తావిస్తూ, దీని వలన లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గడం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం రూపంలో ఇక్కడ కంపెనీలు మరింత ప్రయోజనం పొందుతాయని చెప్పారు.

# ఆపరేషన్ నార్కోస్ – తిరుపతి ఆర్పీఎఫ్



**-నార్కోటిక్ పదార్థాల అక్రమ రవాణాను నిరోధించడానికి రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) ఆపరేషన్ నార్కోస్ను ప్రారంభించింది.**




**మనప్రజాప్రతినిధి//తిరుపతి,**ఈ చర్యల భాగంగా, 2024 నవంబర్ 15వ తేదీ శుక్రవారం ఉదయం 8:00 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ మరియు జీఆర్పీ భద్రతా బలగాలు లగేజ్ కౌంటర్లు, పార్సిల్ ఆఫీస్, రైళ్లు మరియు ప్లాట్‌ఫారమ్‌ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించాయి.తనిఖీల సమయంలో, ఆర్పీఎఫ్‌కు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన కుక్క 'వాయు' ప్లాట్‌ఫారమ్ నెంబర్ 4 5లో నిర్లక్ష్యంగా వదిలిపెట్టబడిన ట్రాలీ బ్యాగ్ మరియు కాలేజ్ బ్యాగ్‌లలో నిషేధిత పదార్థాలను గుర్తించింది.తిరుపతి అర్బన్ మండల రెవెన్యూ అధికారి శ్రీమతి పెద్ది రెడ్డి భాగ్యలక్ష్మి తనిఖీల్లో చేరి, 15.124 కిలోల గంజాయి, విలువ సుమారు ?3,78,100, స్వాధీనం చేసుకోవడాన్ని పర్యవేక్షించారు. ఆమె కుక్క 'వాయు' యొక్క అద్భుతమైన ప్రతిభను అభినందిస్తూ, గంజాయి మరియు ఇతర నార్కోటిక్ పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడానికి ఇలాంటి చర్యలు కొనసాగించాలని అన్నారు.
ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో క్రింది అధికారుల పాత్ర ప్రశంసనీయంగా ఉంది:

ఆశీర్వాదం, సీఐ/జీఆర్పీ
ధర్మేంద్ర, ఎస్ఐ/జీఆర్పీ
రాంబాబు, ఎస్ఐ/ఆర్పీఎఫ్
మునిరాజ, ఏఎస్ఐ/డాగ్ స్క్వాడ్/ఆర్పీఎఫ్
యనాదిరావు, డాగ్ హ్యాండ్లర్ ఈ ఆపరేషన్ భద్రతా

బలగాలు (ఆర్పీఎఫ్ మరియు జీఆర్పీ) ప్రజా ప్రదేశాలను రక్షించడం మరియు మాదక ద్రవ్యాల నుండి సమాజాన్ని దూరంగా ఉంచడంలో అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది.

# ప్రారంభానికి సిద్ధమైన సిద్ధమైన కాళోజీ కళాక్షేత్రం..




**హైదరాబాద్ :** తన కలానికి పదును పెట్టి ప్రజాకవి కాళోజీ నారాయణరావు అన్యాయాన్ని ప్రశ్నించారు. ఆయన తెలంగాణ సమాజానికి, ఉద్యమానికి స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టింది. కాళోజీ సొంత గడ్డ వరంగల్లులో కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించింది. ఆ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. దీనికి సంబంధించిన ప్రత్యేకలు ఓసారి చూద్దాం. 1.2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో కాళోజీ కళాక్షేత్రానికి శంకుస్థాపన చేశారు. 2.దాదాపు పదేళ్ల తర్వాత పనులు పూర్తయ్యాయి. వాస్తవానికి ఈ నెల 9న కాళోజీ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ.. వాయిదా పడింది. 3.ఈ కళాక్షేత్రానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. 4.2 ఎకరాల స్థలంలో రూ.95 కోట్ల వ్యయంతో రెండు అంతస్తుల్లో భవనాన్ని నిర్మించారు. 4.హైదరాబాద్ నగరంలో ఉన్న రవీంద్ర భారతి కంటే పెద్దగా 1,150 మంది కూర్చునేలా భారీ ఆడిటోరియాన్ని నిర్మించారు. స్క్రీన్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.
5.ఈ కళా క్షేత్రంలో అత్యాధునిక సౌండ్, లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. మొదటి అంతస్తులో ఆర్టియం, ప్రీఫంక్షన్ ఏరియా, వంటగది, రెండో అంతస్తులో కాళోజీ వినియోగించిన వస్తువులతో ఆర్ట్ గ్యాలరీ ఉన్నాయి. ఆయన చేసిన రచనలతో గ్రంథాలయం కొలువుదీరుస్తున్నారు. 6.ఈ భవనం ముందు కాళోజీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు. ఉద్యాన పనులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. 7.ఈనెల 19న సీఎం రేవంత్ వరంగల్‌కు రానున్నారు. ఆ రోజే దీన్ని ప్రారంభించాలని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా కుడా ఛైర్మన్ ఇనుగాల వెంట్రామిరెడ్డి కళాక్షేత్రాన్ని పరిశీలించారు.ఈ నెల 19న రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు రానున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానం తోపాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు.సీఎం పర్యటన రూట్ మ్యాప్‌ను కలెక్టర్లు, సీపీ పరిశీలించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ చర్చించారు.